ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 01.10.2024 సమయం 18-10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రభుత్వ ఉద్యోగులు వృద్ధుల హక్కులు , అధికారాలను అర్థం చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని కలెక్టరేట్‌లలో అవగాహన కేంద్రాలను ఏర్పాటు చే స్తుందని - పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

2. హైదరాబాద్ నగరంలో మతపరమైన ఊరేగింపుల సమయంలో DJ సౌండ్ సిస్టమ్‌లు, బాణసంచా కాల్చడాన్ని హైదరాబాద్ పోలీసులు నిషేధించారు.

3. తిరుపతి లడ్డూలను జంతువుల కొవ్వుతో కల్తీ చేశారన్న ఆరోపణలపై సుప్రీం కోర్ట్ లో కేసు ఉన్నందున, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం ( సిట్) - విచారణను ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపి వేసిందని - ఆంధ్రప్రదేశ్ డిజిపి ద్వారకా తిరుమలరావు తెలిపారు.

4. 11 కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే 189 కేసులతో సంబంధం ఉన్న 27 మంది సైబర్ నేరగాళ్లను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్టు చేసింది.

**SENIOR CITIZENS**

వృద్ధుల హక్కులను ప్రభుత్వ ఉద్యోగులు అర్థం చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కలెక్టరేట్లలో అవగాహన కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని పంచాయతీరాజ్ , స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. ఈరోజు హైదరాబాద్ , రవీంద్రభారతిలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వయోవృద్ధుల సాధికారత శాఖ ఏర్పాటు చేసిన

కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. సీనియర్ సిటిజన్లకు గౌరవం, మద్దతుగా ప్రతిజ్ఞ చేయాలని మంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. వృద్ధులు ఎదుర్కొంటున్న కష్టాలను సీతక్క ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని , వారి హక్కులు , శ్రేయస్సును కాపాడేందుకు చర్యలు తీసుకుంటోందని , సీనియర్ సిటిజన్లకు మంత్రి భరోసా ఇచ్చారు. వృద్ధుల కోసం ప్రత్యేకంగా 1-4-5-6-7 హెల్ప్ లైన్‌ను ప్రభుత్వం పటిష్టం చేస్తోందని, వృద్ధుల పోషణ పరిరక్షణ చట్టాన్ని అమలు చేస్తోం దని తెలిపారు. వృద్ధుల సంరక్షణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసినందుకు హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మంత్రి సత్కరించారు. కేవలం రెండు నెలల్లోనే 200 వృద్ధాప్య కేసులను పరిష్కరించడంతో పాటు, వృద్ధుల కోసం ప్రతి బుధవారం హైదరాబాద్ కలెక్టరేట్‌లో ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు దురిశెట్టి గుర్తింపు పొందారు.

**PN**

**DJ:**

హైదరాబాద్ నగరంలో మతపరమైన ఊరేగింపుల సందర్భంగా డీజే సౌండ్ సిస్టమ్స్ ఉపయోగించడాన్ని, బాణసంచా కాల్చడాన్ని పోలీసులు నిషేధించారు. ఈరోజు హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్ ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేశారు. మతపరమైన ఊరేగింపుల సమయంలో అధిక డెసిబుల్ సౌండ్ సిస్టమ్‌లు , బాణసంచా కాల్చడం వల్ల కలిగే శబ్ద కాలుష్యంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేయడంతో ఈ చర్య తీసుకున్నారు. డీజేలు, బాణసంచా నిషేధం ప్రతిపాదనపై తమ అభిప్రాయాలను సేకరించేందుకు గత వారం నగర పోలీస్ కమిషనర్ వివిధ మత సంస్థల ప్రతినిధులు , రాజకీయ పార్టీల నేతలు, ఇతరులతో సమావేశం నిర్వహించారు. నోటిఫికేషన్ ప్రకారం , మతపరమైన ఊరేగింపుల సమయంలో DJ సౌండ్ సిస్టమ్‌లు, DJ సౌండ్ మిక్సర్‌లు , సౌండ్ యాంప్లిఫైయర్‌లు , ఇతర అధిక ధ్వనిని చేసే పరికరాలు, ఉపకరణాలన్నింటిని నిషేధించారు.

**PN**

**LADDU:**

తిరుపతి లడ్డూలను జంతువుల కొవ్వుతో కల్తీ చేశారన్న ఆరోపణలపై సుప్రీం కోర్ట్ లో కేసు ఉన్నందున, దీనిపై విచారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఆ అంశంపై విచారణను తాత్కాలికంగా నిలిపివేస్తుందని ఆ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు తెలిపారు. గత రెండు రోజులుగా , సిట్ సేకరణ , నమూనా ప్రక్రియలను విచారించిన సంగతి విధితమే. ఈలోగా, సుప్రీంకోర్టు నుండి ఒక ఉత్తర్వు వచ్చిందని , దానికి అనుగుణంగా, దర్యాప్తును నిలిపివేశా మని తిరుమల రావు అన్నారు. తిరుపతి లడ్డూల తయారీలో జంతు కొవ్వును వినియోగిస్తున్నారనే ఆరోపణలపై కోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లతో సహా పలు పిటిషన్లను అత్యున్నత న్యాయస్థానం విచారిస్తోందని డిజిపి మీడియాకు తెలిపారు.

**DESK**

**వికారాబాద్ సౌండ్ బైట్**

వికారాబాద్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం **“స్వచ్ఛత హి సేవా ”** కార్యక్రమాలు జిల్లా అంతటా కొనసాగుతున్నాయి. జిల్లాలోని నాలుగు ప్రధాన నియోజకవర్గాల్లోని మున్సిపాలిటీలలో వివిధ అంశాలపై స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయ ని తాండూర్ మున్సిపల్ శాఖ మేనేజర్, స్వచ్ఛతాహి సేవ కో ఆర్డినేటర్ నరేందర్ రెడ్డి చెప్పారు…

**నరేందర్ … సౌండ్ బైట్**

స్ట్రింగర్, వికారాబాద్

**<u>భూపాలపల్లి</u>**

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ భూపాలపల్లి జిల్లా జడ్జి నారాయణ బాబు అన్నారు. ఈ సందర్భంగా స్వచ్చతా హీ సేవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నారాయణ బాబు.. ప్రజలందరూ

పరిసరాల పరిశుభ్రత పాటించాలని, తద్వారా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

పిటిసి, భూపాలపల్లి

**WEP:**

తెలంగాణలో మహిళా పారిశ్రామికవేత్తల కోసం పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు, నీతి ఆయోగ్, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈరోజు మహిళా వ్యవస్థాపక వేదిక – WEP, WE హబ్ నోడల్ సంస్థగా మొదటి రాష్ట్ర అధ్యాయాన్ని ప్రారంభించింది. ఈ వేదిక ద్వారా వివిధ రంగాలలో మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం , మద్దతు ఇవ్వడం , వారి వ్యాపార వృద్ధిని మెరుగుపరచడానికి వనరులు , సాధనాలు, బలమైన నెట్‌వర్క్ ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నీతి ఆయోగ్ సీఈవో, బీవీఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ... భారత ఆర్థిక భవిష్యత్తుకు మహిళా సాధికారత కీలకమన్నారు. WEP - మహిళలకు అవకాశాలను గణనీయంగా పెంచుతుందని కూడా ఆయన చెప్పారు.

PN

**<u>ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్ రెడ్డి</u>**

ప్రభుత్వం అందిస్తున్న రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకొని వ్యాపార రంగంలో రాణించి ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి కోరారు. నాగర్‌కర్నూల్ జిల్లా, పెద్దముద్దునూరు గ్రామంలో గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి శ్రీరామ మిల్క్ పార్లర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజేష్ రెడ్డి... డ్వాక్రా రుణాలతో పాటు వివిధ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకొని పది మందికి ఉపాధి కల్పించడంతో పాటు ఆర్థికంగా కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు.

PTC, నాగర్‌కర్నూల్

**వయోవృద్ధులు - పెద్దపల్లి కలెక్టర్**

వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. వయో వృద్ధులను గుర్తించి , వారికి ఐడి కార్డులు ఇస్తామని తెలిపారు. వయో వృద్ధులు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని , నలుగురితో స్నేహ పూర్వకంగా మెలగాలని కలెక్టర్ కోరారు. సీనియర్ సిటిజన్స్ సంరక్షణ చట్టంపై వృద్ధులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

పిటిసి, పెద్దపల్లి

**CYBER CRIMINALS:**

11 కోట్ల రూపాయలకు పైగా విలువ చేసే 189 కేసులతో సంబంధం ఉన్న 27 మంది సైబర్ నేరగాళ్లను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అరెస్టు చేసింది. వీరిని రాజస్థాన్‌లోని 3 ప్రాంతాల నుంచి ప్రత్యేక పోలీసు బృందాలు అదుపులోకి తీసుకున్నాయి. ఈరోజు హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో బ్యూరో డైరెక్టర్ శిఖా గోయెల్ మాట్లాడుతూ ... నేరస్తులను హైదరాబాద్‌కు తీసుకువచ్చి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వారికి దేశ వ్యాప్తంగా 2 వేల 223 కేసులతో కూడా సంబంధం ఉందని తెలిపారు.

**BYTE ... SIKHA GOYAL**

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో రాష్ట్రం వెలుపల నుంచి భారీ సంఖ్యలో నేరగాళ్లను అరెస్టు చేయడం ఇదే తొలిసారని శిఖా గోయల్ చెప్పారు. ఈ నిందితుల నుంచి 31 ఫోన్లు, 37 సిమ్ కార్డులు, 7 చెక్ బుక్ లు, 2 హార్డ్ డిస్క్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**MSM/MSL**

**ALL INDIA RADIO: HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 01st OCTOBER, 2024**

**SDP: BSR.** **PAGE NO: 01**

**SENIOR CITIZENS**: 16.20

State Panchayat Raj and Women & Child Welfare Minister Dansari Anasuya Seethakka said the State Government will establish awareness centers in Collectorates to ensure government employees understand the rights and privileges of the elderly. The minister was speaking at a program organised by the